For advertisements
Call @
9985253306
9440662699

# రాజధాని వార్తలు
# RAJADHANI VARTALU




అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 121, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2
మంగళవారం,17-10-2023
9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

## 9వ తరగతి విద్యార్థులకు ప్రతి సోమవారం 'ట్యాబ్ డే'

విజయవాడ : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇకపై ప్రతి సోమవారాన్ని 9వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ డేగా నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి శ్రీ. ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయులను ఆదేశించారు.

ఇటీవల పలు పాఠశాలలను సందర్శించిన సందర్భంలో విద్యార్థులు బైజూస్ యాప్ మరియు ట్యాబ్ లను తక్కువగా వినియోగిస్తున్నారనే విషయాన్ని గమనించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సైన్స్, మ్యాథ్స్, సోషల్ సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రతి వారాంతంలో హోంవర్క్ ఇవ్వాలని సూచించారు. అలాగే ప్రతి సోమవారం పాఠశాల ప్రారంభమైన మొదటి 15 నిమిషాల్లో ఎంతమంది విద్యార్థులు ఇచ్చిన ఎక్సర్సైజులు చేశారో విశ్లేషించి అర్థం చేసుకోవాలన్నారు.

చిత్తూరు జిల్లాలోని మాపాక్షి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించినప్పుడు అక్కడి 6వ తరగతి విద్యార్థులకు సైన్స్, సోషల్ సైన్స్ రెండు పాఠ్యాంశాలను 100 శాతం తెలుగు మీడియంలోనే బోధిస్తున్నట్లు తెలిసిందన్నారు.
అయితే ఇప్పటికే 3,4,5వ తరగతి విద్యార్థులకు ఈవీఎస్ సబ్జెక్టును ఇంగ్లీష్ మీడియంలోనే బోధిస్తున్నారని...
కానీ 6వ తరగతిలో తెలుగులో చెప్పడం వల్ల 3,4,5వ తరగతుల్లో నేర్చుకున్న విషయాలు మరిచిపోతారనే విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. ఇలాంటి పాఠశాలలను వెంటనే గుర్తించి బోధనా తీరును సరిదిద్దేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డీఈఓలను ప్రవీణ్ ప్రకాష్ ఆదేశించారు.

## ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం వైయస్ జగన్

విశాఖపట్నం: పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విశాఖకు చేరుకున్నారు. విశాఖ ఎయిర్‌పోర్టులో సీఎం వైయస్ జగన్‌కు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు, పార్టీ ముఖ్య నేతలు ఘనస్వాగతం పలికారు.

విశాఖ ఐటీహిల్ నంబర్2 వద్ద నూతనంగా నిర్మించిన ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని పరిశీలించి.. ఐటీ



కంపెనీల ప్రతినిధులతో ముచ్చటించారు. సీఎం వైయస్ జగన్ వెంట వైయస్ఆర్ సీపీ రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, విడదల రజిని, బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఉన్నారు. బీచ్ క్లీనింగ్‌కు సమకూర్చిన యంత్రాలను సీఎం వైయస్ జగన్ ప్రారంభిస్తారు. అలాగే పరవాడ, అచ్యుతాపురం సెజ్‌లలో ఫార్మా యూనిట్లను ప్రారంభించారు.

Wanted News Conributors in AP, TS for Rajadhanivartalu.com website and also News Paper - Rajadhani Vartalu daily.

If you are a computer savvy, can write in English and Telugu, Have got print and digital media media experience , they you may be a fit for our Organization

Call us to find more about us and see if you like work in a thriving environment

9985253306

## పి.హెచ్.సి ల అభివృద్ధిపై కళ్ళుండి చూడలేని కబోది రామోజీ

**రాజధాని వార్తలు, తాడేపల్లి** :వైయస్సార్సీపి ప్రభుత్వం పైన, ప్రభుత్వ పథకాల పైన, వైయస్ జగన్ పైన అనునిత్యం విషం కక్కుతూ, అబద్ధాలతో అక్కసు వెళ్లగక్కుతున్నట్లే ఈనాడు రామోజీరావు రాతలు, రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు( పి.హెచ్.సి) పై ఆయన గుండెలు బాదుకున్న తీరు, పి.హెచ్.సి ల అభివృద్ధిపై కళ్ళుండి చూడలేని కబోదిలా ఉన్నాయని, నవరత్నాలు ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ అంకంరెడ్డి నారాయణమూర్తి ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వంద శాతం 24/7 పనిచేస్తూ, దేశంలోనే అత్యధిక పి.హెచ్.సి లకు నేషనల్ క్వాలిటీ ఎస్సూరెన్స్ తో ఏపీ అగ్రస్థానంలో ఉందని, స్వయంగా కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రశంసలు కురిపించిందన్నారు. జగనన్న నాడు-నేడు కార్యక్రమంతో కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా పి.హెచ్.సి లు మార్పు చెందడం, 53 వేలకు పైగా పోస్టులు భర్తీ వంటి ఎన్నో విప్లవాత్మక సంస్కరణలతో ప్రభుత్వ వైద్య ఆరోగ్య రంగం రూపురేఖల్ని సమూలంగా మార్చినప్పటికీ, " వైద్యరంగం బలోపేతమా... ఎక్కడ?..అంటూ పచ్చకామెర్ల రోగిలా రామోజీరావు కంటికి కనిపించకపోవడం, జగన్ ప్రభుత్వం మీద విషం చిమ్మడమే అన్నారు.

నిజానికి గత టిడిపి ప్రభుత్వ హయాంలో పి.హెచ్.సి ల నుండి, బోధనాసుపత్రుల వరకు బూత్ బంగ్లాలను తలపించేలా, సిబ్బంది కొరతతో నరకానికి నకళ్ళు అన్నట్లుగా ఉండేవన్నారు. ఆ పరిస్థితిని జగనన్న ప్రభుత్వం సమూల మార్పులతో, ప్రజలకు మెరుగైన వైద్య సేవలకు పెద్దపీట వేస్తూ, అన్ని స్థాయిల ప్రభుత్వ ఆసుపత్రులను స్వర్గధామాలుగా తీర్చిదిద్దారన్నారు.
రాష్ట్రంలోని 1,145 పి.హెచ్.సి ల్లో ఇద్దరు వైద్యులు, ముగ్గురు స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్టులతో కలిపి ప్రతి చోట 14 మందిని నియమించారన్నారు. రూ 664.96 కోట్లతో నాడు-నేడు పనులు చేపట్టి, 922 పి.హెచ్.సి లకు మరమ్మత్తులు చేశారని, మిగిలిన పి.హెచ్.సి లకు కొత్త భవనాల నిర్మాణం నవంబర్ కల్లా పూర్తి చేయనున్నారని తెలియజేశారు. ప్రతి పి.హెచ్.సి లో ఎప్పటికప్పుడు ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తూ, 67 రకాల పరీక్షలు నిర్వహించడానికి వీలుగా, వైద్య పరికరాలు, రసాయనాలను సరఫరా చేస్తూ, 172 రకాల మందులను అందుబాటులో ఉంచి, గ్రామ, వార్డు స్థాయిలలో ప్రాథమిక వైద్యం బలోపేతం చేస్తూ, ప్రజలకు వైద్య సేవల్ని అందుబాటులో ప్రభుత్వం ఉంచిందన్నారు. జగనన్న ప్రభుత్వ సుపరిపాలనపై దుర్విమర్శలు చేస్తున్న రామోజీ రోత రాతల్ని, ప్రజలందరూ అసహ్యించుకుంటున్నారని అంకంరెడ్డి నారాయణమూర్తి తెలియజేశారు.

## కూచిపూడి నాట్య ప్రాచుర్యానికి ఎంతో కృషి

◆ **పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చిన సత్యం కూచిపూడి నాట్య సాంప్రదాయ పరిరక్షణ కి, పునరుద్ధరణకి, ప్రాచుర్యానికి ఎంతో కృషి చేశారని మంత్రి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన అభ్యుదయ శాఖ మంత్రివర్యులు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు ఆర్కే రోజా కొనియాడారు.**





**మచిలీపట్నం:** ఆదివారం కృష్ణాజిల్లా మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలోని శ్రీ సిద్ధేంద్ర యోగి కళాక్షేత్రంలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా యంత్రాంగం, సేవ్ కూచిపూడి ఆర్టిస్ట్, కూచిపూడి అకాడమీ చెన్నై, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, జయహో భారతీయం సంయుక్త ఆధ్వర్యంలో పద్మభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ వెంపటి చిన సత్యం గారి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ముఖ్యంగా అక్షర, ఇమాంసి, అన్షికలు టెంపుల్ నృత్యం, కూచిపూడి ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో డాక్టర్ వెంపటి చినసత్యం మనవరాలు కామేశ్వరి బృందం చెన్నై వారి ఆధ్వర్యంలో మహిషాసుర మర్దిని నృత్యం ఎంతో అద్భుతంగా కమనీయంగా ప్రదర్శించారు.అలాగే నాలుగవ ప్రపంచ కూచిపూడి దినోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వెయ్యి మంది విద్యార్థులు డాక్టర్ వెంపటి చిన సత్యం రూపొందించిన బ్రహ్మాంజలి మహా బృంద నృత్యం ఆహుతులను మంత్రముగ్ధుల్ని చేసింది.

తొలుత ఇంచార్జి మంత్రివర్యులు వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీ సిద్ధేంద్ర యోగి కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డాక్టర్ వెంపటి చినసత్యం జీవిత విశేషాలను తెలిపే చిత్ర ప్రదర్శనను ప్రారంభించారు అనంతరం జ్యోతి ప్రకాశనం చేసి డాక్టర్ వెంపటి చినసత్యం వేడుకలను ప్రారంభించారు.

అనంతరం రాష్ట్ర సృజనాత్మకత సాంస్కృతిక సమితి సీఈవో ఆర్ మల్లికార్జున రావు రూపొందించిన డాక్టర్ వెంపటి చినసత్యం చిత్రపటాన్ని మంత్రులు ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఆర్కే రోజా మాట్లాడుతూ మన సంస్కృతి, కళలను సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. డాక్టర్ వెంపటి చినసత్యం కూచిపూడి నాట్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయులని అన్నారు.

ఈ వేడుకలతో కూచిపూడి ప్రాంతమంతా అంగరంగ వైభవంతో పండుగ వాతావరణం నెలకొంది అన్నారు.
డాక్టర్ వెంపటి చినసత్యం కూచిపూడి గ్రామంలో పుట్టి ఆ గ్రామానికి పరిమితం కాకుండా కూచిపూడి నృత్యాన్ని ప్రపంచంలో మారుమోగేలా కృషి చేశారన్నారు.

ఏ రాష్ట్రానికి వెళ్లిన, ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఏ కార్యక్రమంలోనైనా మొదట తెలుగు నేలను తెలుగు ఖ్యాతిని ప్రతిబింబించే విధంగా కూచిపూడి నృత్యంతో ప్రారంభిస్తారన్నారు.

డాక్టర్ వెంపటి చిన సత్యం మరణించి 13 సంవత్సరాల అయినప్పటికీ వారి శిష్యులు ప్రదర్శించే హావభావాలు,, నృత్యంలో సజీవమై కనిపిస్తున్నారన్నారు.

సినిమా పరిశ్రమలో కూడా వైజయంతి మాల, హేమమాలిని, జయలలిత, ప్రభు ,చంద్రకళ, మంజు భార్గవి వంటి ఎందరో నటీమణులు వారి వద్ద శిష్యరికం చేశారన్నారు.

2011లో 1800 మంది చిన్నారులతో ప్రదర్శించిన కూచిపూడి నృత్యం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదయిందన్నారు.. తల్లిదండ్రులు తమ ఆడపిల్లలను కూచిపూడి నృత్యం నేర్చుకునేందుకు ప్రోత్సహించాలని తద్వారా వారికి వ్యాయామంతో పాటు ఆరోగ్యం కూడా పొందవచ్చు అన్నారు

మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ డాక్టర్ వెంపటి చినసత్యం కూచిపూడి గ్రామంలో పుట్టి కూచిపూడి నాట్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయులని ప్రశంసించారు.
గతంలో విజయవాడ చెన్నై లో జరిగే వారి జయంతి వేడుకలను మంత్రి ఆర్కే రోజా చొరవతో ఈరోజు వారు జన్మించిన కూచిపూడి గ్రామంలోనే జరుపుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు.
కూచిపూడి నృత్యం వంటి కళారూపాలను మరిచిపోతున్న తరుణంలో డాక్టర్ వెంపటి చినసత్యం వారి శిష్య బృందం ప్రపంచవ్యాప్తంగా కూచిపూడి నృత్యానికి ప్రాచుర్యం కల్పిస్తూ ఆరాధిస్తుండడం వారిని వారి తల్లిదండ్రులు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ ప్రతి రాష్ట్రానికి ఏదో ఒక కళారూపం ముఖ్యంగా చెప్పుకుంటున్నామని, ఆ ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూచిపూడి నృత్యం, ఒరిస్సాకు ఒడిస్సి,, ఉత్తరప్రదేశ్ కు కథాకళి, కేరళ కు మోహిని అట్టం వంటి కళారూపాలు ఎంతగానో ప్రాముఖ్యత సంతరించుకున్నాయన్నారు.
మరుగున పడిపోతున్న కూచిపూడి నృత్యానికి
డాక్టర్ వెంపటి చిన సత్యం జీవం పోసి విశ్వవ్యాప్త ప్రాచుర్యానికి ఎంతగానో కృషి చేశారన్నారు.
వివిధ ప్రాంతాల్లోని నాట్యాచారులను, విద్యార్థులను ఒక చోట చేర్చి ఇలాంటి పెద్దయెత్తున వేడుకలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు.

పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ తాను ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గం పరిధిలో మహానుభావులు డాక్టర్ వెంపటి చినసత్యం జన్మించిన కూచిపూడి గ్రామం ఉండటం వారి ద్వారా కూచిపూడి నృత్యం ప్రపంచానికి పరిచయం కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.
అలాగే మన జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య గారు జన్మించిన ప్రాంతం బాట్ల పెనుమర్రు కూడా తన పరిధిలోనే ఉండటం సంతోషకర విషయం అన్నారు.
శ్రీ సిద్ధేంద్ర యోగి కళాశాలను అన్ని విధాల అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రిని, మంత్రిని కోరుతున్నానన్నారు.
రాష్ట్రంలో రెండు కళాశాలలు ఉన్నాయని తెలుగు విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని కూచిపూడి లో ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ సందర్భంగా ప్రముఖ నర్తకి కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత మంజు భార్గవికి డాక్టర్ వెంపటి చినసత్యం జయంతి పురస్కారాన్ని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున రెండు లక్షల రూపాయల నగదు బహుమతిని మంత్రులు అతిథులు అందజేసి ఘనంగా సత్కరించారు.

డాక్టర్ వెంపటి చినసత్యం జీవిత విశేషాలను తెలియజేసే పుస్తకాన్ని ఈ సందర్భంగా మంత్రులు అతిథులు ఆవిష్కరించారు. అలాగే శ్రీ సిద్ధేంద్ర యోగి కళాక్షేత్రం కూచిపూడి ప్రధానాచార్యులు కేంద్ర సంగీత నృత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి గారికి సిద్ధేంద్ర యోగి పురస్కారం, నాట్యాచార్యులు మాధవ పెద్ది మూర్తికి వెంపటి చినసత్యం జీవిత సాఫల్య పురస్కారం, వేదాంతం రాదే శ్యామ్ కు డాక్టర్ పద్మశ్రీ శోభా నాయుడు జీవిత సాఫల్య పురస్కారం, పార్వతీ రామచంద్రన్ కుమారి లంక అన్నపూర్ణ జీవిత సాఫల్య పురస్కారం, పటాన్ మొహిద్దిన్ ఖాన్ కు వెంపటి వెంకట్ సేవా పురస్కారాలను మంత్రులు అతిథులు అందజేసి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యులు డాక్టర్ ఎస్పీ భారతి, రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి చైర్పర్సన్ వంగపండు ఉష, అధికార బాషా సంఘం సభ్యులు డాక్టర్ డి.మస్తానమ్మ, రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఆర్ మల్లికార్జున రావు, డిఆర్ఓ పి. వెంకటరమణ, ఉయ్యూరు ఆర్డిఓ విజయ్ కుమార్, డిఆర్డిఎడ్ డ్వామా పీడీలు పిఎస్ఆర్ ప్రసాదు, సూర్యనారాయణ, విద్యుత్ అధికారి భాస్కరరావు, తహసిల్దార్ ఆంజనేయ ప్రసాద్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు కళాకారులు, వారి తల్లిదండ్రులు, కళాభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

If you are a business need to reach our global audience , then call @ 9440662699

రాజధాని వార్తలు

# అవినీతి...

అవినీతిపరులు ఎక్కడ లేరో చూపించు...అనటంలో అతిశయోక్తి కాదు. చాల కొద్దిమంది మాత్రమే అవినీతికి ఆముడ దూరంలో ఉన్నారు. ఈ శాతం చాల పెరుగవలసి ఉంది.

ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులు లంచం తీసుకుంటూ అవినీతికి పాల్పడుతున్న సంగతి తెలిసిందే. వారు తమకు అనుకూలంగా లేకుండా ఏ ఫైల్‌ను కూడా తరలించరు. ఫార్వార్డింగ్ అథారిటీ ఒక విధమైన ఆర్థిక ప్రయోజనాలను పొందకుండా ఆమోదం కోసం ఫైల్‌ను ఉన్నత స్థాయికి ఫార్వార్డ్ చేయటం లేదు. కొన్ని సందర్భాల్లో వారు పై అధికారులను నిందిస్తారు లేదా కొన్నింటిలో వారు ప్రశ్నార్థకమైన ఫైల్ యొక్క పనిని పూర్తి చేయలేక పోయినందుకు దిగువ సిబ్బందిని నిందిస్తారు.

అవినీతి నిరోధక శాఖ నుండి తప్పించుకోవడానికి వారికి చాలా తెలివైన మార్గాలు ఉన్నాయి. 50 వేలకు పైగా జీతాలు పొందుతున్న అధికారులు ఇప్పటికీ ఫైళ్లను రూట్ చేయడానికి ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రయత్నిస్తున్నారని తెలుసుకోవడం చాలా దురదృష్టకరం.

నేను ఎన్నో శాఖల పేర్లను చెప్పగలను, విజిల్ బ్లోయర్ విధానం అమలులో ఉంది, కాబట్టి ఆ విభాగాలలోని సిబ్బంది ప్రభుత్వానికి తెలియజేయడం ద్వారా అవినీతిని కొంతవరకు
నియంత్రించవచ్చు. ఇది ప్రజా ధనాన్ని ఆదా చేస్తుందని, సమాజ హితం కోసం ప్రభుత్వ పనులను వేగవంతం చేస్తుందని ఆశిస్తున్నాను. ఈ అవినీతిపరులు ఆలోచించాలి, ఉచిత డబ్బుకు దూరంగా ఉండాలి, కష్టపడి పనిచేయాలి, అది వారికి ప్రతిఫలాన్ని, గౌరవం ఇస్తుంది. ఈ మానవ జన్మకు అంతకంటే కావాల్సిందేముంది ?

ఈ అవినీతి కంపు, లంచాలు , నీకిది నాకది సహాయాలు ప్రభుత్వ శాఖలకే పరిమితం కాదు, చాలా సందర్భాలలో ప్రైవేట్ కంపెనీలు, ప్రైవేట్ విద్యాసంస్థలు, ఉన్నత విద్యా సంస్థలు దీనికి మినహాయింపు కాదు. ఈ ప్రైవేట్ రంగంలో చాలా అవినీతి పద్ధతులు, సరఫరాదారులు, ఈవెంట్ మేనేజర్లు, విక్రయదారులతో కొనుగోలు విభాగాల నుండి ప్రారంభమవుతున్నాయి. మీడియా మేనేజర్లు కూడా కొన్ని మీడియా సంస్థలను ముందస్తుగా అంచనా వేయడం , కొన్ని మీడియా అవుట్‌లెట్‌లను దూరం ఉంచటం, ఫంక్షన్లను నిర్వహించడం, ఫంక్షన్లకు తక్కువ ధరకు సరకులు కొని ఎక్కువ ఖర్చు చూపించి ప్రయోజనం పొందటం, కొన్ని మీడియా సంస్థలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా కమిసన్లను పొందటం చూస్తుంటే జుగుప్సాహకారంగా ఉందనేది అక్షరసత్యం.

ఉద్యోగులపై నమ్మకం ఉంచిన ప్రైవేట్ యజమానులకు తెలిసే ఇదంతా జరుగుతుందా ? ఈ అవినీతి పద్ధతులు ఈ ప్రైవేట్ రంగ సంస్థలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిస్తాయి.. అన్నిటికంటే ఎక్కువగా సంస్థల పేరు ప్రతిష్టను దెబ్బతీస్తుంది. తరచూ తనిఖీలు, ధృవీకరణలు, సమర్ధ నిర్వహణ చేసే ఉద్యోగులు ఉంటే ఈ అవినీతి వ్యక్తులను కొంత వరకు తగ్గించవచ్చు. ఈ అవినీతిపరులు జ్ఞానోదయం పొంది, అవినీతి లేని జీవితాన్ని గడపాలని ఆశిస్తున్నాను. ముఖ్యంగా పోస్ట్ కోవిడ్ తరవాత కూడా జ్ఞానోదయం పొందకుంటే ఎలా ?

## ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి సందర్భంగా...

భారత అణు వైజ్ఞానిక రంగంలో విప్లవాత్మక మార్పులతో మనదేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా చాటిన మహమేధావి.

నిజాయితీకి సరళమైన జీవన విధానానికి ప్రసిద్ధిగాంచిన కలాం గారు శాఖాహారి, మద్యపాన వ్యతిరేకి, బ్రహ్మచారి, ఖచ్చితమైన వ్యక్తిగత క్రమశిక్షణ కలిగిన శాంతి కాముకులు, గొప్ప మానవతావాది.

సృజనాత్మకత, సత్రువర్తన, ధైర్యం మూడింటి మేళవింపును నిజమైన జ్ఞానంగా ఉద్బోధించి విద్యార్థులలో విజ్ఞానాన్ని నింపడానికి ప్రయత్నించారు. ప్రపంచ శాంతికోసం పరితపించారు. భారతదేశ క్షిపణి వ్యవస్థ పితామహుడిగా పేరు గడించి రాష్ట్రపతిగా ఎనలేని సేవలందించి భారతరత్న బిరుదును గడించారు.

భారతరత్న, మిస్సైల్ మ్యాన్, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి(15/10/2023) సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరిస్తూ ఘననివాళులు.

-రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్

## లోకేష్ సహకారంతో తాగునీరు సరఫరా

- మంగళగిరి పట్టణం 27వ వార్డు నివాసితులకు లోకేష్ సహకారంతో తాగునీరు సరఫరా
- రెండు మంచినీటి ట్యాంకర్లను పంపించి తాగునీటిని సరఫరా చేయించిన నారా లోకేష్

మంగళగిరి: మంగళగిరి పట్టణంలోని 27వ వార్డు రాజీవ్ గృహకల్ప ఏరియా, మార్కేండేయకాలనీ నివాసితులకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో వాటర్ ట్యాంకర్ల ద్వారా సోమవారం తాగునీటిని సరఫరా చేయించారు.

తాగునీటిని సరఫరా చేసే పైపులైన్లు మరమ్మత్తులకు గురికావడంతో రాజీవ్ గృహకల్ప ఏరియా, మార్కేండేయ కాలనీ నివాసితులు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు.
పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంటనే స్పందించారు.

జలధార పేరుతో రెండు మంచినీటి ట్యాంకర్లను పంపించి తాగునీటిని సరఫరా చేయించారు. వాటర్ ట్యాంకర్లను పంపి తాగునీటిని సరఫరా చేయించిన నారా లోకేష్‌కు రాజీవ్ గృహకల్ప ఏరియా, మార్కేండేయకాలనీ నివాసితులు ధన్యవాదములు తెలిపారు.

FOR ALL YOUR INSURNCE NEEDS CALL NAVEEN
9008640610

# మనమెక్కడ?

- 5 లక్షల మంది మాట్లాడే భాషలో సాహిత్యానికి నోబెల్, మరి మనమెక్కడ ?

నార్వే దేశ జనాభా 54 లక్షలు. అందులో ఒక అంచన పది శాతం మంది అంటే అయిదున్నర లక్షల మంది మాత్రమే మాట్లాడే ఒకానొక నార్వేకు చెందిన "నైనార్స్క్" మాండలిక భాషలో రాసిన రచయిత జాన్ ఫోసెకు ఈ యేటి సాహిత్య నోబెల్ బహుమతి వచ్చింది. వ్యక్తం కాని విషయాలను తన రచనల్లో వ్యక్తపరచడంలో ఫోసే సిద్ధహస్తుడు అని అవార్డు ఎంపిక కమిటి చెప్పింది. సంతోషం.

ఈలెక్కన పది కోట్ల మందికి పైగా మాట్లాడే తెలుగుకు సాహిత్య నోబెల్ ఎప్పటికయినా వస్తుందా? అన్న ప్రశ్న మెదలాలి. ఎందుకు రాకూడదు? అన్న ఆశ మొలకెత్తాలి. కానీ- తెలుగువారికి అలాంటి చిన్న చిన్న విషయాలమీద పెద్ద పట్టింపు ఉండదు కాబట్టి చర్చ అకడెమిక్ డిబేట్ స్థాయికి కూడా వెళ్లదు

కవులను, రచయితలను, పండితులను, వైయాకరణులను, సాహితీ విమర్శకులను గుర్తించి, గౌరవించడం ఒకప్పుడు సంస్కారం. మర్యాద. తెలుగులో జ్ఞానపీఠం అవార్డుకు అర్హుడై%ౕా%ఆ అవార్డు రాక%ౕా%మనసు గాయపడ్డ "సరస్వతీపుత్ర" బిరుదాంకితుడు పుట్టపర్తి నారాయణాచార్యుల సంగతి ఇది.

నేను హిందూపురంలో విలేఖరిగా పనిచేస్తున్నప్పుడు పెనుకొండలో ఒక సాహితీ కార్యక్రమంలో ప్రధాన వక్తగా పుట్టపర్తి నారాయణాచార్యులు వస్తున్నారని తెలిసి పెనుకొండ వెళ్లాను. ఆ ఊళ్లో ఒక పండితమిత్రుడి ఇంట్లో పుట్టపర్తి వారున్నారు. నా వయసు 20. వారి వయసు 70 దాటి ఉంటుంది. అంత పెద్దాయనతో ఏమి మాట్లాడాలో? ఎలా మాట్లాడాలో? తెలియదు. కానీ ఆయన్ను చూడాలి. కలవాలి. మాట్లాడాలని ఉబలాటం. నేను అప్పటికి పారాయణంలా చదువుకుంటున్న శివతాండవం గురించి ఆయనకు చెప్పాలి అనుకుంటూ ఆయన బసచేసిన ఇల్లు చేరాను.

మహా మహా పండితులే పుట్టపర్తివారితో మాట్లాడలేరు అని ఎన్నెన్నో కథలు ఇదివరకే విని ఉన్నవాడిని. "నేను అది రాశా ఇది రాశా అని ఎవరయినా హెచ్చులుపోతే వారితో ఆయన ఒక ఆట ఆడుకుంటారు. ఏమీ తెలియదు అని అంటే తనకూ ఏమీ రాదని చిన్నపిల్లాడిలా హాయిగా కలుపుగోలుగా మాట్లాడతారు" అని మా గురువుగారు అనేకసార్లు చెప్పిన విషయం నాకు గుర్తుంది.

పుట్టపర్తి వారంటే నాకొక పులకింత నమస్కారం పెట్టుకుని వెళ్లిపోతాను అడగండి అని అక్కడ నాకు పరిచయమున్న ప్రఖ్యాత అష్టావధాని ఆశావాదిగారిని అభ్యర్థించాను. ఆయన మెల్లగా వెళ్లి అడిగారు. రమ్మన్నారు. ఫలానా పమిడికాల్వ చెంచు సుబ్బయ్య కొడుకును అని నమస్కారం పెట్టాను. గౌరిపెద్ది శిష్యుడే కదా మీనాయన? లేపాక్షి ఓరియంటల్ కాలేజీయేనా? అన్నారు. ఫలానా కర్రా వెంకటసుబ్రహ్మణ్యం శిష్యుడిని అని కూడా చెప్పా. అంతే కూర్చోమన్నారు. కర్రా సుబ్రహ్మణ్యం- పుట్టపర్తి కడప రామకృష్ణ హై స్కూల్లో కలిసి కొంతకాలం పనిచేశారు.

కర్రా సార్ నాకు వ్యాకరణం ఛందస్సు అలంకారాలను మీ శివతాండవాన్ని ముందు పెట్టుకుని పాఠం చెప్పారు అన్నాను- ఆయన ఆనందిస్తారు అనుకుని. ఆయన దిగులుగా మొహం పెట్టి ఎందుకప్పా! పద్యం కడుపు నింపుతుందా? కాలు నింపుతుందా? ఏ ఇంగ్లీషో, లెక్కలో నేర్చుకోకపోతివా! ఎక్కడన్నా ఉద్యోగానికన్నా పనికొస్తా ఉండె కదా! అని నిట్టూర్చారు. శివతాండవంలో "తలపైన చదలేటి అలలు తాండవమాడ" పద్యం నాకు నేనే కల్పించుకుని పాడాను- ఆయన పొంగిపోయి కౌగలించుకుని అభినందిస్తారనుకుని. సాహిత్యానికి మెతుకులు పుట్టే రోజులు కాదు నాయనా! ఇష్టానికి చదువుకో బతుకు తెరువుకు ఇంకేమన్నా చూసుకో! అన్నారు. ఇక మాట్లాడేదేమీ లేదన్నట్లు మౌనంగా ఉండిపోయారు.

నమస్కారం పెట్టి బయటికి వచ్చి పెనుకొండ రోడ్ల మీద కాసేపు తిరిగి సాయంత్రం ఆయన సాహిత్యోపన్యాసంలో శ్రోతగా జనం మధ్య కూర్చున్నా. ఆయన 13 ఏళ్ల వయసులో రాసిన తొలికావ్యం పెనుకొండ లక్ష్మితో మొదలు పెట్టి విజయనగర వీధుల్లో వీరవిహారం చేయించారు. గంటన్నరపాటు నేను అయిదు వందల ఏళ్ల కిందట పెనుకొండ వేసవి విడిదిలో కృష్ణదేవరాయల పక్క సీట్లో కూర్చుని ఉన్నట్లు గాల్లో తేలిపోయా. కాలేజీ పిల్లలు, ఊరి జనం ఈలలు, కేకలు, చప్పట్లు. మనం రోజూ తిరిగే పెనుకొండ ఇంత గొప్పదా! అని ప్రేక్షకుల్లో కొందరు పొంగిపోయారు.

నాకు మాత్రం ఆయన్ను కలిసి మాట్లాడానన్న ఆనందం కంటే...ఆయన వైరాగ్యం, కొత్తతరానికి సాహిత్యం కూడు పెట్టదన్న నిర్వేదం ఇప్పటికీ వెంటాడుతోంది.

"ఒకనాడు కృష్ణరాయ కిరీట సుమశేఖరంబయిన
అభయ హస్తంబు మాదిబీ
ఒకనాడు గీర్దేవతకు కమకంకణ స్వనమయిన
మాధురీ ప్రతిభమాదిబీ
ఒకనాడు రామానుజ కుశాగ్ర బుద్ధికే చదువు
నేర్పినది వంశమ్ము మాదిబీ
ఒకనాటి సకల శోభలకు తానకంబయిన
దండిపురంబు పెనుగొండ మాదిబీ
తల్లిదండ్రుల మేధ విద్యా నిషద్య పాండితీ శోభ
పదునాల్గు భాషలందు,
బ్రతుకునకు బడిపంతులు, భాగ్యములకు
చీడబట్టిన రాయలసీమ మాది"

అని ఆయనే చెప్పుకుని బాధపడ్డారు. పద్నాలుగు భాషల్లో ప్రావీణ్యం. వందకు పైగా ప్రచురితమయిన పుస్తకాలు. వందల కొద్దీ ప్రింట్ కాకుండా కాలగర్భంలో కలిసిపోయిన రచనలు. శ్లోకం, పద్యం, గద్యం, పాట, కథ, నవల, విమర్శ, అనువాదం. వేన వేల ఉపన్యాసాలు. వందల కొద్దీ పుస్తకాలకు పీఠికలు. ముందుమాటలు. సూపర్ బజార్ ను సంస్కృతంలో "నిషద్య" అంటారు. తల్లిదండ్రుల నుండి ఆయనకు వారసత్వంగా వచ్చింది విద్యా నిషద్య. భాగ్యాలకు చీడబట్టిన రాయలసీమలో బతుకుదెరువుకు బడి పిల్లలకు తెలుగు పాఠాలు చెప్పుకుంటున్నాను అని ఎంతగా కుమిలిపోయారో?

తను పదమూడో ఏట రాసిన పెనుకొండ లక్ష్మి కావ్యం విద్వాన్ కోర్సులో తనకే పాఠంగా వస్తే తన రచననే పాఠంగా చదువుకుని పరీక్ష రాసిన కవి పుట్టపర్తి. ప్రపంచ సాహిత్య చరిత్రలో ఇలాంటి పురస్కారం ఇంకొకరికి వస్తుందా? ఎన్ని జ్ఞాన పీఠాలు, ఎన్ని నోబెల్ పురస్కారాలు ఈ గౌరవానికి సమానం? అని నాలాంటి అభిమానులు గర్వంగా చెప్పుకుంటూ ఉంటారు ఇలా జ్ఞానపీఠం ఒక్కటే కాదు ఏ పీఠాలు గుర్తించక అనామకంగా పోయిన తెలుగు కవులెందరో? ప్రపంచంలో కేవలం అయిదున్నర లక్షల మంది మాట్లాడే భాషలో రాసిన ఫోసే నోబెల్ సాహిత్య బహుమతి తెచ్చుకున్న సందర్భంగా ఆనందిస్తూ తెలుగువారిగా కనీసం మనల్ని మనం కూడా గుర్తించక గాయపడ్డ కవి గుండెలలో రాయబడని కావ్యాలెన్నో? రాసిన కావ్యాలకు గుర్తింపు లేక బాధపడ్డ హృదయాలెన్నో? తలచుకుంటూ తలలు వంచుకుందాం

సేకరణ - శ్రీలక్ష్మి

Ayurvedic Consultation
Dr. Viswanath
9393990138

rajadhanivartalu.com
9440662699



## విశాఖ శారదాపీఠంలో శరన్నవరాత్రి మహోత్సవములు

- సర్వాంగ సుందరంగా ముస్తాబైన పీఠం

● మహిళలచే నిత్యం కుంకుమార్చనలు


● 20వ తేదీన సామూహిక అక్షరాభ్యాసములు

శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉత్సవాల కోసం విశాఖ శ్రీ శారదాపీఠం ప్రాంగణం శారదా పీఠం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. శరన్నవరాత్రి మహోత్సవములు ఈనెల 24వ తేదీ వరకు కొనసాగుతాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ సాయంత్ర సమయంలో కుంకుమార్చనలు నిర్వహిస్తారు. ఈపూజల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొంటారు. వారికి రాజశ్యామల అమ్మవారి యంత్రాలను అందజేయనున్నట్లు పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి తెలిపారు.

అలాగే 20వ తేదీన మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతీ పూజ, సామూహిక అక్షరాభ్యాసములు ఉంటాయని తెలిపారు. అక్షరాభ్యాసాల్లో పాల్గొనే బాల బాలికలకు శారదామాత పాదాల చెంత పూజలందుకున్న పుస్తకాలను, పెన్నులను అందిస్తామని, ఇందులో పాల్గొనదలచిన పిల్లల తల్లిదండ్రులు ముందుగానే తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఇతర వివరముల కోసం 94403 93333 నెంబరుకు సంప్రదించాలని సూచించారు. శరన్నవరాత్రి మహోత్సవాల్లో ప్రతి రోజూ ఉదయం రాజశ్యామల అమ్మవారి నిజరూప దర్శనముంటుంది. నిజరూపంలో దర్శనమిస్తున్న రాజశ్యామల అమ్మవారికి స్వరూపానందేంద్ర స్వామి చేతులమీదుగా విశేష అభిషేకం జరుగుతుంది.

నవరాత్రుల్లో లోక కళ్యాణార్థం శ్రీదేవీ భాగవత పారాయణ, అమ్మవారి సన్నిధిలో శ్రీచక్ర నవావరణార్చన నిర్వహిస్తారు. అలాగే సాయంత్రం శ్రీ శారదా స్వరూప రాజశ్యామల, చంద్రమౌళీశ్వరులకు పీఠార్చన ఉంటుంది. అనంతరం సాంస్కృతిక ఆరాధన జరుగుతుంది. అమ్మవారు నిత్యం విశేష అలంకరణలో దర్శనమిస్తుంది. తొలిరోజు బాలా త్రిపురసుందరి, రెండో రోజు మహేశ్వరి, మూడో రోజు వైష్ణవి, నాలుగో రోజు అన్నపూర్ణ, ఐదవ రోజు లలితా త్రిపుర సుందరి. ఆరో రోజు సరస్వతి, ఏడో రోజు మహాలక్ష్మి, 8వ రోజు మహాకాళి, 9వ రోజు మహిషాసుర మర్ధిని, విజయదశమి పర్వదినాన విజయదుర్గగా దర్శనమిస్తుంది. తమిళనాడుకు చెందిన అలంకార భట్టర్ల చేతులమీదుగా అమ్మవారి అలంకరణలు ఉంటాయి. విజయదశమి పర్వదినాన శమీ వృక్షం వద్ద ఆయుధ పూజతో ఉత్సవాలు ముగుస్తాయి.

విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించి శరన్నవరాత్రి మహోత్సవాల్లో అందరూ పాల్గొని రాజశ్యామల అమ్మవారి కృపా కటాక్షములు పొందాలని స్వాత్మానందేంద్ర స్వామి పిలుపునిచ్చారు.




వినుకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు డిపార్ట్మెంట్ వాల్ పై కవి కరీముల్లా కు తెలుగు భాష ఉద్దండుల ప్రక్కన ఇలా స్థానమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్న కవి కరీముల్లా

## విఐటి -ఏపీ విశ్వవిద్యాలయ విద్యార్థులు-కరాటే ఛాంపియన్‌షిప్‌లో 2 రజత , ఒక కాంస్య పతకాలు



అమరావతి: విశాఖపట్నంలో జరిగిన జాతీయ స్థాయి ఇన్విటేషనల్ దక్షిణ భారత కరాటే ఛాంపియన్‌షిప్‌లో 2 రజత , ఒక కాంస్య పతకాలను సాధించిన విఐటి -ఏపీ విశ్వవిద్యాలయ విద్యార్థులు అక్టోబర్ 8, 2023న విశాఖపట్నంలో జరిగిన జాతీయ స్థాయి ఇన్విటేషనల్ సౌత్ ఇండియన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో విఐటి -ఏపీ విశ్వవిద్యాలయ విద్యార్థులు తమ మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యాన్ని ప్రదర్శించి రెండు రజత, ఒక కాంస్య పతకాన్ని సాధించారు. బి.టెక్ రెండవ సంవత్సరం చదువుతున్న వతనేష్ శర్మ బ్లాక్ బెల్ట్ కాటా విభాగంలో రజత పథకం, బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న జాన్ శామ్యూల్ ఆరెంజ్ బెల్ట్ కాటా విభాగంలో రజత పథకం, మరియు బి.టెక్ రెండవ సంవత్సరం చదువుతున్న సాయి గణేష్‌కు ఆరెంజ్ బెల్ట్ కాటా విభాగంలో కాంస్య పతకం సాధించారు.

## విద్వేషాలను ఆపి ప్రగతిని సాధించండి-జనచైతన్య వేదిక

గుంటూరు: ఆంధ్రప్రదేశ్ లో విద్వేషాలను, వేధించడం, వెంటాడటం, ప్రతిపక్ష నేతలపై దాడులు చేయటం లాంటి దుశ్చర్యలను ఆపి ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి కోసం కృషిచేయాలని జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది.

ఈనెల 15వ తేదీన ఆదివారం ఉదయం గుంటూరు లోని జనచైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశంలో జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తో పాటు ప్రముఖ వైద్యులు డా.యర్రా నాగేశ్వరరావు, %ూxఖజ% రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. రాధాకృష్ణమూర్తి, ప్రోగ్రెసివ్ ఫోరం ఉపాధ్యక్షులు %ఖ.ఖ.దీ% మురళి కృష్ణారావు తదితరులు ప్రసంగించారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ గత 53నెలలుగా ఆంధ్రప్రదేశ్ లో నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులు నత్తనడకన నడుస్తున్నాయని పోలవరం, వెలుగొండ, హంద్రీనీవా, వంశధార లాంటి ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోతున్నారన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో నీటిపారుదల ప్రాజెక్టులకు 5శాతం లోపే కేటాయించి అందులో సగం మాత్రమే ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో స్థానిక ప్రభుత్వాలు అద్వాన్న స్థితిలో ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం 14, 15 వ ఆర్థిక సంఘం ద్వారా అందిస్తున్న నిధులను సైతం రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళిస్తుందని అన్నారు.

పంచాయతి సర్పంచులు నిధులు, విధులు లేక ఉత్సవ విగ్రహాలుగా మారినారన్నారు. సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థలు సమాంతర వ్యవస్థలుగా మారి గ్రామ సర్పంచ్ కు విలువలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ఉత్పాదక వ్యయం కన్నా అనుత్పాదక వ్యయం పెరుగుతూ 10లక్షల కోట్ల అప్పుతో అప్పుల ఊబిలోకి నెట్టివేయబడిందని ప్రతినెల 7వేల కోట్లకుపైగా వడ్డీ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. దక్షిణాది రాష్ట్రాలన్నింటిలో తలసరి ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ అట్టడుగున ఉందని, ఉపాధి కల్పనలో అధమ స్థానానికి చేరిందని, అక్షరాస్యతలో దేశంలోనే 32వ స్థానంలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల ప్రజలకు గతంలో అమలవుతున్న 27రకాల సంక్షేమ పథకాలను రద్దుచేయడం ద్వారా ఆయావర్గాల అభ్యున్నతికి గండిపడిందన్నారు. స్వదేశీ, విదేశీ పెట్టుబడులు రాబట్టలేక పోతున్నారని మరోవైపు రాష్ట్రం నుండి పెట్టుబడులు తెలంగాణ, కర్ణాటక లకు తరలిపోతున్నాయన్నారు.

ఆదానికి ఆంధ్రప్రదేశ్ ను ధారాదత్తం చేస్తూ




కృష్ణపట్నం, గంగవరం పోర్టులు బీచ్ శాండ్ మైనింగ్, ఫ్లైయాష్ లను అప్పనంగా ఇస్తున్నారని తెలిపారు. గంగవరం పోర్ట్ లో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న 10.4 శాతం వాటాను కేవలం 645 కోట్లకే ఆదాని గ్రూపుకు ఇవ్వడం దురదృష్టకరం అన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని విశ్వవిద్యాలయాల్లో, విద్యాసంస్థలలో బోధన , బోధనేతర సిబ్బంది నియామకాలు జరుగకపోవడం, %ణూజ% పరీక్ష నిర్వహించకపోవడం వలన విద్యప్రమాణాలు తగ్గిపోయాయన్నారు. ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. రాధాకృష్ణమూర్తి ప్రసంగిస్తూ నేటి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలు తెలుపుకొనేందుకు అవకాశం ఇవ్వడం లేదని, దమ్ముంటే మా ప్రభుత్వం ఉన్నంతకాలం నిసనలు చేయొద్దని ఒక చట్టం చేయ్యండని పేర్కొన్నారు.


విద్యుత్ చార్జీలు దాదాపు 7సార్లు పెంచడం వలన సామాన్యులకు, పారిశ్రామికవేత్తలకు పెనుభారంగా మారిందన్నారు. పోలీస్, రెవెన్యూ వ్యవస్థలు అధికార పార్టీ నేతల చేతుల్లో కీలు బొమ్మలుగా మారాయని , ప్రతిపక్ష నేతలపై, కార్యకర్తలపై దాడులు పెరుగుతున్నాయని చట్టం అధికార పార్టీకి చుట్టంగానూ ప్రతిపక్షాలకు శత్రువుగా మారటం ద్వారా ప్రజాస్వామ్యానికి, భావప్రకటన స్వేచ్ఛకు అవరోధంగా మారినాయన్నారు.

ప్రోగ్రెసివ్ ఫోరం ఉపాధ్యక్షులు కె.వి.బి. మురళి కృష్ణా రావు ప్రసంగిస్తూ గత నెలరోజులుగా ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడి పోలీసులు, న్యాయవాదులు, న్యాయమూర్తులు, మీడియా, అంతా అక్రమ కేసుల విచారణలోనే నిమగ్నం కావడం విచారకరమన్నారు.

రాజధానిపేరుతో మూడుముక్కలాటకు స్వస్తి పలికి గతంలో అంగీకరించిన అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేయాలని కోరారు. సుప్రీంకోర్టులో రాజధాని విషయంలో విచారణ జరుగుతుండగా పరోక్షంగా విశాఖకు ప్రభుత్వ కార్యాలయాలను, శాఖాధిపతులను పంపాలని చేస్తున్న కుటిల ప్రయత్నాలను ఆపాలని కోరారు.

-వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి



**సాగర్ బోర్ వెల్స్**
సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి
అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.
సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్
గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి
బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ
ఫోన్ :7981075683, 9652246869

# RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699, www.rajadhanivartalu.com

- విట్ యూనివర్సిటీ, ఏపీ
ఐనవోలు
0863-2370444

- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

- ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
94930657

- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
నీరుకొండ
0863-2429299

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
గుంటూరు
0863-2119726

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
డా.యం.ఎ. రెహమాన్
విజయవాడ
0866-2475087

- చింతలూరు ఆయుర్వేదం
డాక్టర్ డి.విశ్వనాథ్
9032990138

- డా. రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మందడం
87902 27564

- శాస్త్రి బామ్ ఆయుర్
మంగళగిరి
7999959999

- రవికాంత్
ఐటీ కన్సల్టింగ్
9908188454

- వీడియో షూటింగ్
హరీష్
9666643567

- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
నవీన్
6305479394

- గాలిసా రియల్ ఎస్టేట్
అమరావతి
7288851163

- మధు గ్రాఫిక్స్ డిజైనర్
హైదరాబాద్
6303728907

- ఈకామర్స్ కన్సల్టింగ్
నవీన్
9008640610

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్
9394139239
8143444459

- ఎట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
మంగళగిరి
0866-2466675

- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ
మంగళగిరి
040-40038590

- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
తాడేపల్లి
8004252422

- చైతన్య జి.జి బ్యాంక్
రాయపూడి
గుంటూరు జిల్లా
08645-244266

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం
0866-2452129

- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
తాడేపల్లి
0863-2340678

- యూ యస్ ఎ
స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్కు
001-2489965595

- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
9959308664

- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
మంగళగిరి
08645-234002

- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
789998999

- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్
08645-275239

- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
మంగళగిరి
994860855

- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
7793903754
digitalexponents.in

- నాని స్వీట్స్
మంగళగిరి
8374220220
9989229799

- అయ్యూబ్ బిర్యానీ హౌస్
ఇబ్రహీంపట్నం
9502727306

- ఇమ్మానుయేల్ చర్చ్
ఐనవోలు
9866777439

- రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ప్రెసిడెంట్ చి.రమేష్
మంగళగిరి
0863-999999

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: 9100669324

- జానీ మ్యారేజ్ లింక్స్
విజయవాడ
985394613

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
0891-2763332

- జ్ఞానానందం
ఐనవోలు చర్చ్
8790878542

- Centuriaon University
Rollavaka , AP
9840015963

- NOVOTEL
VIJAYAWADA
0866-6688999

- Crystal Constructions
GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment,
Mangalagiri
9440662699

- అరవింద స్కూల్
వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
మంగళగిరి
08645-246878

- SPRITS Colleges
Kadapa
9848664650

- Sri Venkateswara panbrokers
Guntur
0863-2228628

- Bismilla Biryani Point
Tadepalli
6300096288

- VIVA School
Nambur
0866 668 8999

- K. Satyanarayana Murthy
Advocate
High Court of AP
9849332679

- Adarsha Educational Society
Visakhapatnam
0891-287 4605

- Sri Sivanath Ayurvedic Clinic
Vijayawada
09440 162256

- Khaleel Bhai Family Restaurent
Guntur
855087555

- Hotel Ilapuram
Vijayawada
0866-2575251

- IVY Overseas
Vijayawada
73375 55680

- AICA Events
9133133688

- Lemontree Premier
Vijayawada
0866-6919999

- Manipal Hospitals
Vijayawada
0866-2469700

- Christian Rights Protection Service of India
Vijayawada
79897 88645

- REDEFINE HR
CHENNAI
9440 63553

- Eurekha Child
An AID India Initiative
Chennai
89398 20480

- Rushad Opticals
Mangalagiri
99667 87654

- Madeena Trading Company
Vijayawada
9000628426


Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan